# కీర్తన 13

ి. ప్రధానగాయకునికి. దావీదు కీర్తన.

యెహోవా, ఎన్నాళ్లవరకు నన్ను మరిపోవుదువు? నిత్యము మరచెదవా? నాకెంతకాలము విముఖడవై
యుందువు?
2 ఎంతవరకు నా మనస్సులో నేను చింతపడుదును? ఎంతవరకు నా హృదయములో పగలంతయు దుః
ఖాక్రాంతుడనై యుందును? ఎంతవరకు నా శత్రువు నామీద తన్ను హెచ్చించుకొనును?
3 యెహోవా నా దేవా, నామీద దృష్టియుంచి నా కుత్తరమిమ్ము
4 నేను మరణనిద్ర నొందకుండను – వాని గెలిచితినని నా శత్రువు చెప్పుకొనకుండను, నేను తూలిపోయి
యుండగా నా విరోధులు హర్షింపకుండను, నా కన్నులకు వెలుగిమ్ము.
5 నేనైతే నీ కృపయందు నమ్మికయుంచి యున్నాను. నీ రక్షణవిషయమై నా హృదయము హర్షించుచున్నది.
యెహోవా నాకు మహోపకారములు చేసియున్నాడు. నేను ఆయనను కీర్తించెదను.

# Psalms 13

To the chief Musician, A Psalm of David.

1 How long wilt thou forget me, O LORD? for ever? how long wilt thou hide thy face from me?

2 How long shall I take counsel in my soul, having sorrow in my heart daily? how long shall mine enemy be exalted over me?

3 Consider and hear me, O LORD my God: lighten mine eyes, lest I sleep the sleep of death;

4 Lest mine enemy say, I have prevailed against him; and those that trouble me rejoice when I am moved.

5 But I have trusted in thy mercy; my heart shall rejoice in thy salvation.

6 I will sing unto the LORD, because he hath dealt bountifully with me.